## క్లుప్తంగా

### గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ



పౌష్టికాహారం అందజేస్తున్న సూపరింటెండెంట్ షరీనా

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వీకే షోరూం అధినేత మల్లికార్జున్ నిరుపేద గర్భిణులకు వెజిటబుల్ బిర్యానీ, గుడ్లు, అరటి పండ్లు అందజేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ జేవీవీ వారు పదేళ్లుగా క్రమం తప్పకుండా గర్భిణులకు ప్రతినెలా పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలను పోగొడుతూ విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అవగాహన కల్పిస్తున్నారని వెల్లడించారు. వేసవిలో కూల్ డ్రింక్స్ తాగకుండా దాక్టర్ల సూచనల మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజా, జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, రామ్మోహన్, సుబ్బారావు, గుర్రం విజయ్‌బాబు, ప్రభాకర్, కటకం శ్రీనివాసులు, రాధయ్య, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

### నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సేవలు చిరస్మరణీయం



నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రామ్‌కుమార్‌రెడ్డి, రాజ్యలక్ష్మి

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి అభివృద్ధి ప్రదాత, మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి సేవలు చిరస్మణీయమని వైఎస్సార్‌సీపీ తిరుపతి జిల్లా అధ్యక్షుడు, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. వెంకటగిరిలోని నేదురుమల్లి నివాసంలో గురువారం జనార్ధన్‌రెడ్డి వర్ధంతిని జరుపుకున్నారు. నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి రాజ్యలక్ష్మి, కుటుంబ సభ్యులతో కలిసి జనార్ధన్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ వెంకటగిరి నియోజకవర్గానికి, తమ కుటుంబానికి 44 ఏళ్లుగా అనుబంధం ఉందన్నారు. వెంకటగిరి ప్రజల ఆశీర్వాదంతోనే తన తండ్రి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా, ముఖ్యమంత్రిగా, తన తల్లి నేదురుమల్లి రాజ్యలక్ష్మి ఎమ్మెల్యే గా, మంత్రిగా పనిచేశారని గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు పలు అభివృద్ధి పనులు చేపట్టారని, వారి వారసుడిగా ఎన్నికల బరిలో ఉన్న తనను ఆదరించాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి సేవ చేసే భాగ్యం కల్పించాలని అభ్యర్థించారు.

### నేడు సైదాపురంలో నేదురుమల్లి ప్రచారం

సైదాపురం: వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి శుక్రవారం మర్లపూడి, చాగణం, సైదాపురం గ్రామాల్లో ప్రచారం చేయనున్నట్టు ఆ పార్టీ మండల కన్వీనర్ ఎం రవికుమార్ తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సీఎం జగన్‌తోనే రాష్ట్రాభివృద్ధి

- విద్యా, వైద్యం రెండు కళ్లు
- కరోనా కాలంలోనూ ఆగని సంక్షేమం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

రాపూరు : ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్ రెడ్డితోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం రాపూరులో రోడ్ షో నిర్వహించారు. ముందుగా సిద్ధలయ్య ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ర్యాలీగా కాపువీధి, మసీదు వీధి, కొత్తపేట మీదుగా మూడు రోడ్ల కూడలికి చేరుకున్నారు. ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చారని తెలిపారు. విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తు చేశారు. 2014లో ఎన్నికల్లో చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కటీ నెరవేర్చలేదన్నారు. బాబు వస్తే జాబు వస్తుందని, ఒక్క ఉద్యోగమూ ఇవ్వలేదని, ఇప్పుడు మరోసారి మోసం చేసేందుకు సిద్ధమయ్యారని దుయ్యబట్టారు. చంద్రబాబు ఎంత మోసగాడో ప్రధాని మోదీకి బాగా తెలుసని, అందుకే ఆయనను దూరంగా ఉంచారని పేర్కొన్నారు. ఇక్కడ ఎమ్మెల్యేగా పనిచేసిన కురుగొండ్ల రామకృష్ణ పదేళ్లలో ప్రజలకు చేసింది శూన్యమన్నారు. తనకు అవకాశం ఇస్తే నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు తీయిస్తానన్నారు.

**ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి**

తాను గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో 76 వేల ఇళ్లకు వెళ్లాలని తెలిపారు. ప్రజల సమస్యలు తెలుసుకున్నానని పేర్కొన్నారు. తనను గెలిపిస్తే ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న జగన్‌మోహన్ రెడ్డిని మళ్లీ సీఎం చేసుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి గురుమూర్తి,ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

**రాపూరులో జనార్ధన్‌రెడ్డి వర్ధంతి**

రాపూరులోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో గురువారం మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి వర్ధంతిని జరుపుకున్నారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మస్తాన్ యాదవ్, వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభి రామిరెడ్డి, మండల కన్వీనర్ పాపకన్ను దయాకర్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీనారాయణరెడ్డి, వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ నెల్లూరు రవీంద్రారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు ధనుంజయరెడ్డి, తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, దందోలు బాలగోపాల్‌రెడ్డి, కలపాటి మధుసూదన్‌రెడ్డి, బత్తిన హరికృష్ణారెడ్డి, బండి తిరుపాల్‌రెడ్డి, సర్పంచ్ జయమ్మ, వెంకటసుబ్బయ్య, మురళీమోహన్‌రెడ్డి, రమణారెడ్డి, గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు.



రాపూరులో జరిగిన ర్యాలీలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు



రాపూరులో రోడ్డు షోలో మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



కలువాయి రోడ్‌షోలో పాల్గొన్న నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి

**హామీలు అమలు చేశాం...ఆదరించండి**

కలువాయి: వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని, ఆయనను మరో మారు ముఖ్యమంత్రిగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన గురువారం కలువాయి, వెంకటరెడ్డిపల్లి, రాజుపాళెం, కుల్లూరు గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రజల సమస్యల పరిష్కారమే అజెండాగా పని చేస్తామని, ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్ రెడ్డి, ఎంపీపీ ఆర్ లక్ష్మీదేవి, పార్టీ కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి, సొసైటీ చైర్మన్ చల్లా సుబ్బరామిరెడ్డి, కలువాయి సర్పంచ్ దేచూరు పెంచలమ్మ, మాదాసు గంగాధరం, జేసీఎస్ కన్వీనర్ మాదాసు పవన్ పాల్గొన్నారు.

## మంచి చేసిన ప్రభుత్వానికి అండగా ఉండండి



చిల్లకూరు: ఓట్లు అభ్యర్థిస్తున్న మేరిగ మురళీధర్

- 14 ఏళ్లలో చంద్రబాబు చేసింది శూన్యం
- ఓడిపోతామన్న భయంతోనే దాడులు
- వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్

చిల్లకూరు : 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబునాయుడు ప్రజలకు చేసింది శూన్యమని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యేఅభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన గురువారం చిల్లకూరులోని అండర్ బ్రిడ్జి ప్రాంతం నుంచి అంబేడ్కర్ కూడలి వరకు భారీ రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు తన హయాంలో ప్రజలకు ఏమీ చేయలేదని ఆరోపించారు. అందుకే ఆయన మాటలను ప్రజలు నమ్మడం లేదన్నారు. ఎన్నికల్లో ఓడిపోతామని భయంతోనే దాడులకు దిగుతున్నారని దుయ్యబట్టారు. రాష్ట్రంలో పేదరికం లేకుండా చేయాలనే ఉద్దేశంతో సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పలు సంక్షేమ పథకాలు అమలుచేసినట్టు వివరించారు. ఎక్కడా అవినీతికి తావులేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదు జమ చేశారని గుర్తు చేశారు. దీంతో ప్రజలు జగనన్నకు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. దీన్ని ఓర్వలేక చంద్రబాబు, కూటమి దగాకోరు రాజకీయాలకు పాల్పడుతున్నట్టు పేర్కొన్నారు. అన్ని వర్గాలకూ మంచి చేసిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి అండగా ఉండాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సీఈసీ సభ్యుడు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల తర్వాత చిల్లకూరులో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం అరుంధతీ వాడలోని మాతమ్మ ఆలయంలో పూజలు చేశారు. కార్యక్రమంలో యద్దల నరేంద్రరెడ్డి, కట్టా రామచంద్రారెడ్డి, ముప్పాళ్ల అనూరాధ, ట్రేడ్ యూనియన్ నాయకులు నందవరం సుబ్బారావు, ఆళ్ళ రాజేష్‌రెడ్డి, మేనకూరు భాస్కరరెడ్డి, కొట్టు అశోక్, అనుదీప్, కమృద్దీన్, మల్లి శ్రీనివాసులు, రమేష్, మునస్వామిశెట్టి, హరి, సురేష్, రవీంద్రరెడ్డి, మాతయ్య, చల్లా అంకయ్య, గురునాథం, చంద్రశేఖర్, కన్నయ్య, వెందోటి మాధవయ్య, చిల్లకూరు నారయ్య పాల్గొన్నారు.



తాటిగుంటచెరువులో ప్రచారం చేస్తున్న మేరిగ మురళీధర్

**వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవ్వరూ ఆపలేరు**

కోట : ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయాన్ని ఎవరూ అడ్డుకోలేరని గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తెలిపారు. ఆయన తాటిగుంటచెరువులో ప్రచారం చేశారు. ఈ సందర్భంగా 50 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. కార్యక్రమంలో దువ్వూరు శ్రీనివాసులురెడ్డి, నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి, సంపత్‌కుమార్‌రెడ్డి, దువ్వూరు రమణారెడ్డి, పాదర్తి రాధాక్రిష్ణారెడ్డి, మధుసూదన్‌రెడ్డి, మొబీన్, క్రిష్టారెడ్డి, ప్రసాద్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## జగనన్నను మరోసారి సీఎంను చేసుకుందాం



రాపూరు: సిద్ధవరంలో ప్రచారం చేస్తున్న నాయకులు



18వ వార్డులో ప్రచారం చేస్తున్న సర్వజ్ఞకుమార యాచేంద్ర



16న వార్డులో ప్రచారం చేస్తున్న సాయికృష్ణయాచేంద్ర

రాపూరు: పేదల పక్షపాతి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి సీఎంను చేసుకుందామని వైస్ ఎంపీపీ పెంచలరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు కయ్యూరు మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. ఆయన గురువారం సిద్ధవరంలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారుఉ. ప్రసాద్‌రెడ్డి, రామిరెడ్డి, సర్పంచ్ పెంచలయ్య, శంకరయ్య, హరిరెడ్డి పాల్గొన్నారు.

**జగనన్నతోనే సంక్షేమ పాలన**

సైదాపురం: జగనన్నతోనే సంక్షేమ పాలన సాధ్యమని వైఎస్సార్‌సీపీ నేతలు మన్నారపు భరత్‌కుమార్, పుట్టా మునిరత్నం, వాచ్‌బాబు తెలిపారు. వారు గురువారం కలిచేడు గ్రామంలో ప్రచారం చేశారు. తిరుపతి ఎంపీగా గురుమూర్తి, వెంకటగిరి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్ కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. మన్నారపు వీరాస్వామి, గాలేటి వెంకటేశ్వర్లు, గుమ్మడి వెంకటేశ్వర్లు, అచ్చి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

**సంక్షేమ రథసారథిని మళ్లీ గెలిపించండి**

వెంకటగిరి రూరల్: సంక్షేమ రథసారథి సీఎం జగనన్నను మరోసారి గెలిపించాలని వెంకటగిరి రాజా కుటుంబ సభ్యులు, వీబీ సాయికృష్ణ యాచేంద్ర, సర్వజ్ఞకుమార యాచేంద్ర కోరారు. వారు గురువారం వెంకటగిరిలోని 16, 17, 18, 19 వార్డుల్లో ప్రచారం చేశారు. గతంలో ఎవరూ వెంకటగిరిని అభివృద్ధి చేయలేదన్నారు. నేడు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారని తెలిపారు. ఆయనకు ఒక్క అవకాశం ఇవ్వాలని కోరారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతుశారద, పార్టీ పట్టణ కన్వీనర్ జి ఢిల్లీబాబు, న్యాయవాది ఎల్ కోటేశ్వరరావు, ఆవుల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ ఎంఏ నారాయణ, ధనియాల రాధ, జలగం కామాక్షి, కాలే చెంచు నరసింహ పాల్గొన్నారు.

## సంక్షేమ పాలనకు అండగా నిలుద్దాం



వాకాడులో ప్రచారం చేస్తున్న నాయకులు

వాకాడు : రాష్ట్రంలోని వైఎస్సార్ సీపీ సంక్షేమ పాలనకు అండగా నిలుద్దామని ఆ పార్టీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్ శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆయన గురువారం వాకాడు దళితవాడ, చర్చి కాంపౌండు, రెడ్డిగారి దిబ్బ, టెంకాయతోపు, బీసీ కాలనీ, ముస్లిం కాలనీలో ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఫ్యాను గుర్తుకు రెండు ఓట్లు వేసి వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. ఉపసర్పంచి పాపారెడ్డి రాజశేఖర్‌రెడ్డి, గూడూరు సుధాకర్‌రెడ్డి, దువ్వూ రు భార్గవ్‌రామ, నెల్లూరు పెంచలరెడ్డి, కాటంరెడ్డి రామలింగారెడ్డి, వాకాటి రవికుమార్, ఎంబేటి గిరిబాబు, వంశీరెడ్డి, కోడూరు వెంకటరమణారెడ్డి, కోడూరు మధురెడ్డి, వైపీ సుమంత్, అల్లం క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ సీపీతోనే పేదల సంక్షేమం



చిల్లకూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి



చిల్లకూరు : నెలబల్లిరెట్టపల్లిలో నాయకులు, కార్యకర్తల ప్రచారం

చిల్లకూరు : వైఎస్సార్ సీపీతోనే పేదల సంక్షేమం సాధ్యమని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన గురువారం ఇంటింటా ప్రచారం చేశారు. అనంతరం అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ స్ఫూర్తితో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకునేందుకు మేరిగ మురళీధర్‌ను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అదేవిధంగా ఉడతావారిపాళెం పంచాయతీలో మాజీ ఎంపీపీ దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, స్థానిక నాయకులు, కలవకొండలో సర్పంచ్ ఉడతా సుబాషిణి, శ్రీనివాసయాదవ్, కమ్మవారిపాళెంలో నక్కా రాజేష్, తమ్మినపట్నంలో సర్పంచ్ సుబ్రమణ్యం, లింగవరంలో సర్పంచ్ నాశిన సుబ్రమణ్యం, నెలబల్లిరెట్టపల్లిలో మాజీ సర్పంచ్ కట్టా రవీంద్రరెడ్డి, యల్లా శ్రీనివాసులురెడ్డి, అన్నంరెడ్డి రమేష్‌రెడ్డి, కట్టా పవన్, బాలక్రిష్ణ, దొంతాల అనీల్ రెడ్డి, కట్టా కరుణాకర్‌రెడ్డి, కసిరెడ్డి హరిప్రసాద్ రెడ్డి, గొట్టిపల్లి మధురెడ్డి, గుండాల బాబు, చెన్నూరు సాయికుమార్ తదితరులు ప్రచారం చేశారు.

**కోగిలిలో ఇంటింటా ప్రచారం**

చిట్టమూరు(చిల్లకూరు): సర్పంచ్ తీపలపూడి శ్రావణి గురువారం చిట్టమూరు మండలం కోగిలి పంచాయతీ కోగిలి, గొల్లపాళెం, పేరంటాల మిట్ట, రాఘవేంద్రపురం, వేముగుంటపాళెం, సోమసముద్రంలో ప్రచారం చేశారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. రెహమాన్, మస్తాన్, షఫీ, సోమరాజుపల్లి రాఘవేంద్రరావు, ఎస్‌కే రాజా, ఖాదర్‌బాషా, ఎస్‌కే ఖలీల్, గుమ్మడి మణి, కనిబోయిన దశయ్య, మల్లి రమణయ్య, విజయ్, దారా అనీల్, సుబ్రహ్మణ్యం, తీపలపూడి శ్రీను, ఫణీంద్ర, మణికంఠ పాల్గొన్నారు.

# వెంకటగిరిలో ప్రగతి పరుగులు

వెంకటగిరి పట్టణానికి రాష్ట్రంలోనే ప్రత్యేక స్థానం ఉంది. ఇక్కడ చేనేత పరిశ్రమపై ఎక్కువ మంది ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. రాజాల పరిపాలనలో ఎంతో పేరు గడించిన వెంకటగిరి ప్రభుత్వాలు, పాలకుల నిర్లక్ష్యం కారణంగా వెనుకబడుతూ వచ్చింది. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి 9వ బెటాలియన్, చీనీ, నిమ్మ పరిశోధనా స్థానం, ఐఐహెచ్‌టీ, గురుకుల పాఠశాలతోపాటు పలు అభివృద్ధి పనులు చేపట్టారు. తర్వాత వచ్చిన పాలకులు పట్టించుకోకపోవడంతో అభివృద్ధి ఆమడ దూరంలో నిలిచిపోయింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రగతి పథంలో సాగుతోంది.

– సైదాపురం/వెంకటగిరి రూరల్

- జీజీఎంపీ నిధులతో మారిన రూపు రేఖలు
- ఆధునిక వసతులతో ప్రభుత్వ బడులు, ఆస్పత్రులు
- జగనన్న కాలనీ, టిడ్కో గృహాలతో విస్తరిస్తున్న పట్టణం
- ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలు



రూ.53 లక్షలతో నిర్మించిన అగ్రిల్యాబ్



వెంకటగిరి పట్టణం వ్యూ

వెంకటగిరి పట్టణం చేనేత పరిశ్రమకు ప్రసిద్ధి. ఇక్కడ ఎక్కువ మంది నేత కార్మికులు ఉన్నారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కురుగొండ రామకృష్ణ దోచుకోవడమే ధ్యేయంగా పనిచేశారు. జన్మభూమి కమిటీలు ప్రజలను పీల్చి పిప్పి చేశాయి. ప్రస్తుత ప్రభుత్వం ఏర్పాటయ్యాక సీఎం పట్టణంపై ప్రత్యేక దృష్టి సారించారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, అర్బన్ హెల్త్ క్లినిక్‌లు, విలేజ్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించి స్థానికంగా సేవలు అందేలా చర్యలు తీసుకున్నారు. నాడు-నేడు కింద ప్రభత్వ పాఠశాలలను బాగుచేశారు. సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీలు నిర్మించి పట్టణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అలాగే సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటుచేశారు.

**మరో పట్టణంగా మారుతున్న జగనన్న కాలనీ**

గత టీడీపీ హయాంలో పంచాయతీకి నాలుగైదు పక్కా ఇళ్లు మాత్రమే మంజూరు చేశారు. అవికూడా జన్మభూమి కమిటీ సభ్యులు, టీడీపీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చారు. ఈ ప్రభుత్వంలో అర్హతే ప్రామాణికంగా లబ్ధిదారులను ఎంపిక చేసి స్థలాలు మంజూరు చేశారు. వెంకటగిరి మున్సిపాలిటీలోని 25 వార్డులకు సంబంధించి చెవిరెడ్డిపల్లి వద్ద 90 ఎకరాల్లో లేఅవుట్ వేసి 2500 మందికి ఇళ్లు మంజూరు చేశారు. అంతేగాక 40 అడుగుల వెడల్పుతో సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించారు. విద్యుత్, తాగునీరు తదితర మౌలిక సదుపాయాలు కల్పించారు. ఆలయాలు, శ్మశానం, కమ్యూనిటి హాల్, అంగన్‌వాడీ సెంటర్లు, ప్రభుత్వ పాఠశాలలను మంజూరు చేశారు. ఇప్పటికే ఈ కాలనీలో 80 శాతం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి చాలామంది కాపురాలు ఉంటున్నారు. లబ్ధిదారుల స్థలాలను రిజిస్ట్రేషన్ చేసి హక్కు పత్రాలు పంపిణీ చేశారు.

**నగర వనంతో ఆహ్లాదకర వాతావరణం**

జగనన్న కాలనీ, టిడ్కోగృహాల ఎదురుగా సుమారు 110 ఎకరాల్లో రూ.2 కోట్లతో నగర వనాన్ని ఏర్పాటుచేశారు. తద్వారా పట్టణ ప్రజలకు ఆహ్లాదకర వాతావరణం కల్పించారు. వ్యాయామం చేసుకునేందుకు, పిల్లలు ఆడుకునేందుకు వసతులు కల్పించారు.

**ఆస్పత్రుల ఆధునికీకరణ**

నియోజకవర్గంలోని వెంకటగిరి, బాలాయపల్లి, డక్కిలి మండలాల ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ఆస్పత్రులను అభివృద్ధి చేశారు. గత ప్రభుత్వంలో ప్రథమ చికిత్స చేసి తిరుపతికి రెఫర్ చేసేవారు. ఈ ప్రభుత్వం నాడు-నేడు కింద ప్రభుత్వ ఆస్పత్రుల రూపురేఖలు మార్చింది. ఆధునిక వసతులు ఏర్పాటుచేసింది. సీహెచ్‌సీలో రూ.1.66 కోట్లతో అదనపు భవనం నిర్మించారు. కార్పొరేట్ దీటుగా ఆపరేషన్ థియేటర్, ఆధుని పరికరాలు, రోగులకు మంచి బెడ్లు, వార్డుల్లో ఎల్ఈడీ టీవీలు ఏర్పాటు చేశారు. దీంతో రోజుకు 250లకు పైగా ఓపీలు వస్తున్నాయి. ఎమెర్జెన్సీ కేసులకు సైతం సత్వరం వైద్య సేవలు అందిస్తున్నారు.

**ఇంటి ముంగిటకే ప్రభుత్వ సేవలు**

సచివాలయాలు, వలంటీర్ల వ్యవస్థలతో ప్రజలకు ఇంటి వద్దే ప్రభుత్వ సేవలను అందిస్తున్నారు. స్థానికంగా ఏర్పాటైన సచివాలయంలో545 పౌర సేవలు అందుబాటులోకి తెచ్చారు. గడప గడపకూ మన ప్రభుత్వం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకునేలా చర్యలు తీసుకున్నారు.

**జీజీఎంపీ నిధులు రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు**

జీజీఎంపీ నిధులు రూ.50 లక్షలతో ఒక్కో సచివాలయాన్ని నిర్మించారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 25 వార్డుల్లో పర్యటించిన నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. సీసీరోడ్లు, డ్రైనేజీలు నిర్మించారు. కొళాయిలు, విద్యుత్ లైట్లు ఏర్పాటుచేయించారు.

**యంత్ర సేవా పథకంతో రైతులకు ఆసరా**

ప్రస్తుత సీఎం వ్యవసాయానికి పెట్ట పీట వేశారు. రైతులకు ఆసరాగా ఇచ్చేందుకు వైఎస్సార్ యంత్ర సేవా పథకాన్ని అమలుచేశారు. రైతులను సీహెచ్‌సీ గ్రూపులుగా ఏర్పాటుచేసి రూ.15 లక్షల విలువైన యంత్రాలను 50 శాతం సబ్సిడీతో అందజేశారు. నియోజకవర్గంలో 40 గ్రూపులకు 40 యంత్రాలను అందించారు. రైతుల సౌకర్యార్థం రూ.53 లక్షలతో అగ్రి ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు.

| నియోజకవర్గ సమాచారం | | |
|---|---|---|
| ఓటర్లు | - | 2,39,240 |
| పురుషులు | - | 1,16,936 |
| మహిళలు | - | 1,22,300 |
| పోలింగ్‌కేంద్రాలు | - | 236 |
| సంక్షేమ ఫలాల మొత్తం | - | రూ.2,500 కోట్లు |
| మొత్తం మండలాలు | - | 6 |
| జనాభా | - | 3.75 లక్షలు |

**నాడు- నేడుతో మారిన ప్రభుత్వ పాఠశాలలు**

గత ప్రభుత్వ హయాంలో ప్రభుత్వ పాఠశాలల్లో సరైన వసతులు ఉండేవి కాదు. పాఠశాలలను మూసి వేసే పరిస్థితికి తీసుకువచ్చారు. జగన్ అధికారంలోకి వచ్చాక విద్యపై ప్రత్యేక దృష్టి సారించారు. నాడు-నేడు కింద పాఠశాలల రూపురేఖలు మార్చారు. కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పించారు. వెంకటగిరిలో ఫేజ్-1 కింద రూ.5.64 కోట్లతో 26 పాఠశాలలు, ఫేజ్-2 కింద రూ.5,0502 కోట్లతో 57 పాఠశాలల్లో అభివృద్ధి పనులు చేపట్టారు. ఎల్ఈడీ బోర్డులు, పర్నిచర్స్, కంప్యూటర్ ల్యాబ్స్, క్రీడా పరికరాలు అందుబాటులోకి తెచ్చారు. ఆధునిక వసతులతో మరుగుదొడ్లు నిర్మించారు.

**1008 టిడ్కో గృహాలు**

టిడ్కో గృహాలు నిర్మించి ఇస్తామని చెప్పి టీడీపీ ప్రభుత్వం లబ్ధిదారుల నుంచి రూ.లక్షల్లో డీడీలు కట్టించుకుంది. ఒక్కరికి కూడా ఇల్లు ఇవ్వలేదు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చాక రివర్స్ టెండరింగ్‌తో పనులు పునఃప్రారంభించి నిర్మాణాలు చేపట్టారు. గత నెలలో డిప్యూటీ సీఎం నారాయణస్వామి చేతుల మీదుగా టిడ్కో గృహాలను ప్రారంభించారు. 1008 మందికి ఇళ్లు పంపిణీ చేశారు. సబ్‌స్టేషన్, వాటర్ సౌకర్యం, ఎస్టీపీ, విశాలమైన రోడ్లు, డ్రైనేజీలు కూడా నిర్మించారు.



నిర్మాణాలు పూర్తయిన టిడ్కో గహాలు

## మేరిగ మురళీధర్‌కు ఒక్క అవకాశం ఇవ్వండి



వృద్ధురాలిని ఓటు అడుతున్న రేవంత్ చక్రవర్తి



5వ వార్డులో ప్రచారం చేస్తున్న దేవసేనమ్మ

గూడూరు రూరల్ : గూడూరు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న తన తండ్రి, వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలని డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి కోరారు. ఆయన గురువారం గూడూరు పట్టణంలోని 19, 21, 22 వార్డుల్లో ప్రచారం చేశారు. సీఎం వైఎస్. జగన్ మోహన్‌రెడ్డి పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. ఇలాగే సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ఆయనను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బత్తిని విజయకుమార్, మాజీ కౌన్సిలర్లు తాళ్లూరు శ్రీనివాసులు, దాసరి వెంకటేశ్వర్లు, చల్లా శ్యామ్‌కుమార్, కాంద్ర నారాయణరెడ్డి, అల్తాఫ్, శైలేష, పూర్ణచంద్ర, రఫీ, గోపీయాదవ్ పాల్గొన్నారు. అలాగే 5వ వార్డులో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పానకా దేవసేనమ్మ ప్రచారం నిర్వహించారు. మైనార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మగ్దూం మొహిద్దీన్, వార్డు ఇన్‌చార్జ్ హషీమ్, జలీల్, అజీజ్‌ఖాన్, సంధాని, బాబు, శ్రీనాథ్ పాల్గొన్నారు. గూడూరు రూరల్ పరిధిలోని పురిటిపాళెం, నీలగిరిసంఘం, రోటరీనగర్ ప్రాంతాల్లో నాయకులు విస్తృత ప్రచారం చేశారు. గండవరం రామచంద్రారెడ్డి, పెంచలరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, విష్ణు, సునీల్‌రెడ్డి, చింతంరెడ్డి కృష్ణ కిషోర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ కృష్ణ ప్రసాద్‌రెడ్డి, నిరంజనరెడ్డి, యుగంధర్‌రెడ్డి, రూపేష్‌రెడ్డి, దయాకర్, చిన్న, విజయ్, ప్రవీణ్, సురేష్, శ్రీనివాసులు, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

## చేసిన మేలును గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయండి



చెన్నూరు రోడ్ షోలో ప్రజలకు అభివాదం చేస్తున్న మేరిగ మురళీధర్



చెన్నూరులో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న అశేష జనవాహిని

గూడూరు రూరల్: అర్హతే కొలమానంగా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ప్రభుత్వానికి మరో అవకాశం ఇవ్వాలని వైఎస్సార్‌సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ కోరారు. ఆయన గురువారం చెన్నూరులో ర్యాలీ, రోడ్ షో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిందన్నారు. మీ ఇంట్లో మీకు మంచి జరిగి ఉంటేనే ఓటు వేయమని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్ మోహన్‌రెడ్డి అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పాలన అందించినట్టు పేర్కొన్నారు. 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. జేసీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, యద్దల నరేంద్రరెడ్డి, జెడ్పీటీసీ ఊటుకూరు యామిని, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఊటుకూరు మహేంద్రరెడ్డి, ఇందుకూరు జనార్ధన్ రెడ్డి, ముప్పాళ్ల చంద్రమోహన్‌రెడ్డి, రాజేష్ యాదవ్, కటికాల శేషగిరి, కల్లూరు రవి, ఏఎంసీ వైస్ చైర్మన్ కొట్టు గోవర్ధన్, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ యల్లంటి సనత్‌కుమార్, మండ్ల సురేష్‌బాబు పాల్గొన్నారు.

## క్లుప్తంగా

### ముగిసిన పండరి భజన శిక్షణ


గురువులను సత్కరిస్తున్న శ్రీ ద్రౌపదీదేవి భజన బృందం చిన్నారులు, తల్లిదండ్రులు

పిచ్చాటూరు: పట్టణంలోని ద్రౌపదీదేవి ఆలయంలో 101 రోజులుగా నిర్వహించిన చిన్నారుల పండరి భజన శిక్షణ గురువారంతో ముగిసింది. ఈ సందర్భంగా చిన్నారులు, వారి తల్లిదండ్రులు కలిసి శిక్షణ ఇచ్చిన గురువులు లోకేష్, శివకుమార్, తులసి, శ్రీవాణిని ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. నిర్వాహకులు మణికంఠన్ మాట్లాడుతూ ఇకపై శిక్షణ పొందిన చిన్నారుల భజన బృందం టీటీడీ, ఇతర ఆలయాలతో పాటు జాతర, తిరుణాళ్ళు వంటి ఉత్సవాల్లో భజన ప్రదర్శనలు ఇస్తారన్నారు.

### పోలీసు బలగాల కవాతు

నాగలాపురం: ప్రశాంత వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు గురువారం సాయంత్రం మండలంలోని బీరకుప్పం, నాగలాపురం పట్టణంలో కేంద్ర పోలీసు బలగాలు కవాతు నిర్వహించాయి. సత్యవేడు సీఐ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు రాబోయే ఎన్నికకలు శాంతియుతంగా, ప్రశాంతంగా నిర్వహిస్తామని భరోసా కల్పించడంకోసం కేంద్ర బలగాలు, పోలీసులు కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాగలాపురం ఎస్ఐ ఓబయ్య, హెడ్ కానిస్టేబుల్ హనీఫ్, రాధాకృష్ణ, సిబ్బంది, సాయికృష్ణ, నాగరాజు పాల్గొన్నారు.

### అప్రమత్తంగా ఉండాలి


సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి దివాకర్

బుచ్చినాయుడుకండ్రిగ: ప్రస్తుత వేసవిలో ఎండల తీవ్రతకు వడదెబ్బ బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి దివాకర్‌బాబు తెలిపారు. మండలంలోని గాజులపెళ్లూరు గిరిజన కాలనీలో గురువారం ఆయన గ్రామస్తులతో సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉదయం 10 గంటల్లోపు సాయంత్రం 5 గంటల తర్వాత మాత్రమే బహిరంగ ప్రదేశాల్లో తిరగాలన్నారు. ఎండవేడిమిని తట్టుకునేలా గొడుగు, కాటన్ దుస్తులు ధరించాలన్నారు. నీరు ఎక్కువగా, కొబ్బరినీళ్లు, మజ్జిగ, గంజి, జావ లాంటి పానీయాలు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

### వృద్ధులకు దుస్తుల పంపిణీ


దుస్తులు పంపిణీ చేస్తున్న అభిమాన సంఘ నాయకులు

నాయుడుపేటటౌన్: సినీనటి సాయిపల్లవి పుట్టిన రోజు సందర్భంగా ఆమె అభిమానులు గురువారం మేరి వృద్ధుల ఆశ్రమంలో దుస్తుల పంపిణీ తోపాటు అన్నదానం చేశారు. పట్టణంలో పలు కూడళ్ల వద్ద మజ్జిగ పంపిణీ చేశారు. అభిమాన సంఘ నాయకులు జయప్రకాష్, దిలీప్, వెంకటేష్, ప్రసాద్,తదితరులు ఉన్నారు.

### ఏకం కావాలి

నాయుడుపేటటౌన్ : బహుజనులు రాజ్యాధికారం సాధించుకునేందుకు ఏకం కావాలంటూ ఏడీపీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇంగిలాల రామచంద్రరావు పిలుపు నిచ్చారు. పట్టణంలోని ప్రవేటు కన్వెన్షన్ హాల్‌లో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బహుజన సమాజ్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో ఏడీపీఎస్ నాయకులు తూపిలి నాగరాజు, ఎం గురు పాల్గొన్నారు.

### గర్భిణులకు పౌష్టికాహారం పంపిణీ


గర్భిణులకు పౌష్టికాహారం అందజేస్తున్న సూపరింటెండెంట్ షరీనా

గూడూరు రూరల్ : గూడూరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో గురువారం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో వీకే షోరూం అధినేత మల్లికార్జున్ నిరుపేద గర్భిణులకు వెజిటబుల్ బిర్యానీ, గుడ్లు, అరటి పండ్లు అందజేశారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ షరీనా మాట్లాడుతూ జేవీవీ వారు పదేళ్లుగా క్రమం తప్పకుండా గర్భిణులకు ప్రతినెలా పౌష్టికాహారం పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ప్రజల్లో మూఢనమ్మకాలను పోగొడుతూ విద్యార్థుల్లో సైన్స్‌పట్ల అవగాహన కల్పిస్తున్నారని వెల్లడించారు. వేసవిలో కూల్ డ్రింక్స్ తాగకుండా డాక్టర్ల సూచనల మేరకు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డాక్టర్ రాజా, జేవీవీ అధ్యక్షుడు వేగూరు రాజేంద్రప్రసాద్, చెంచునారాయణ, రామ్మోహన్, సుబ్బారావు, గుర్రం విజయ్‌బాబు, ప్రభాకర్, కటకం శ్రీనివాసులు, రాధయ్య, శ్రీనివాసచారి, తదితరులు పాల్గొన్నారు.

### రేపు ప్రచారం ముగించాలి

శ్రీకాళహస్తి: సార్వత్రిక ఎన్నికల ప్రచారం 11వ తేదీ శనివారం సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల నేతలు తమ తమ ప్రచారాలను ముగించాలని ఆర్డీఓ రవిశంకర్‌రెడ్డి తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించుకునే ఉద్యోగులు శుక్రవారం సాయంత్రం 5గంటల వరకు అవకాశం ఉందని తెలిపారు.

పట్టణంలో ధగధగలాడుతున్న సెంట్రల్ లైటింగ్



అగ్రి టెస్టింగ్ ల్యాబ్



సూళ్లూరుపేట-శ్రీకాళహస్తి రోడ్డును డబుల్‌లైన్ రోడ్డుగా విస్తరణ



# రూ.513 కోట్లతో పేట ప్రగతి

- అభివృద్ధికి చిరునామాగా మున్సిపాలిటీ
- రూ.516.3 కోట్లతో మారిన స్వరూపం


నాడు గతంలో ఉన్న ప్రభుత్వాస్పత్రి


నేడు మారిన ప్రభుత్వాస్పత్రి రూపు రేఖలు

సూళ్లూరుపేట : ఆంధ్రా–తమిళనాడు సరిహద్దు ప్రాంతం సూళ్లూరుపేట. తమిళనాడు నుంచి వచ్చేటపుడు ఈ రాష్ట్రానికి ముఖద్వారం సూళ్లూరుపేట కావడం విశేషం. నాలుగు దశాబ్దాలనుంచి వెంటాడుతున్న వెనుకబాటు. ఇది నిన్నటిమాట.. నేడు సూళ్లూరుపేట పట్టణం స్వరూపమే మారిపోయింది. ప్రగతి శరవేగంగా పరుగులు తీసింది. నాడు–నేడు పథకంతో కార్పొరేట్ తరహాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధి, అత్యాధునిక వైద్య పరికరాలతో ప్రభుత్వాస్పత్రి, పట్టణ శివారు ప్రాంతాల్లోని నిరుపేదల ఆరోగ్య రక్షణకు అర్బన్ హెల్త్ క్లినిక్‌ల ఏర్పాటు, పట్టణంలో సిమెంట్‌రోడ్ల నిర్మాణం, విస్తరణ, మురుగునీటి కాలువలు, పట్టణంలోని ఊళ్లను తలపించే విధంగా జగనన్న కాలనీలు, నిరుపేదల కోసం సకల సౌకర్యాలతో టిడ్కో ఇళ్లు, అందరూ ఆరోగ్యంగా వుండడం కోసం జిమ్ ఏర్పాటు, ఇంటిముందుకే సేవలు అందించే సచివాలయ సిబ్బంది, వలంటీర్లు...ఇలా సుమారు రూ.516.30 కోట్లతో పురోగతి కనిపిస్తోంది.

మున్సిపాలిటీలో 2011 జనాభా లెక్కల ప్రకారం 45,701 మంది ఉండగా, ప్రస్తుత జనాభా సుమారు 90 వేల మంది వరకు ఉంటారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఏర్పాటయ్యాక అభివృద్ధి పరుగులు పెట్టింది. గత ప్రభుత్వ పాలనలో పల్లెటూళ్లను తలపించే పందలగుంట, పసలపెంచలయ్య కాలనీ (వట్రపాళెం), సూళ్లూరు, బొగ్గుల కాలనీ, నాగరాజపురం, సోనియాగాంధీ నగర్, సాయినగర్, ఇసుకమిట్ట, కోళ్లమిట్ట ప్రాంతాల్లో సిమెంట్‌రోడ్లు, డ్రైనేజీ కాలువలు నిర్మించారు. ముఖ్యంగా ఇరుకు వీధుల్లోని ఆక్రమణలను తొలగించి రెండు వైపులా డ్రైనేజీ కాలువలు నిర్మించారు. విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేసి, సుమారు 10 మీటర్ల వెడల్పుతో రోడ్లు వేశారు. దీంతో పట్టణానికి నూతన శోభ సంతరించుకుంది. మున్సిపల్ సాధారణ నిధులు రూ.3.90 కోట్లు, 14, 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.2.12 కోట్లు, గడప గడపకు మన ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులు రూ.97.50 లక్షలు, స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ నిధులు రూ.1.60 కోట్లతో సుమారు 30 కిలోమీటర్లు దూరం మేర సీసీ రోడ్లు, 35 కిలోమీటర్లు దూరం డ్రైనేజీ కాలువలు నిర్మించారు. నాడు–నేడు పథకం కింద పట్టణంలోని 11 స్కూళ్ల రూపు రేఖలు మార్చేశారు. రూ.142 కోట్లతో పట్టణంలో శాశ్వత తాగునీటి పథకం అమలు చేస్తున్నారు. దీనికి సంబంధించి మంగళంపాడు చెరువులో సమ్మర్‌స్టోరేజీ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. సూళ్లూరుపేట ప్రభుత్వాస్పత్రిని రూ.5 కోట్లతో అభివృద్ధి చేశారు. పట్టణంలోని వినాయకుడి సెంటర్‌లో నెర్రికాలువపై కోటి రూపాయలతో కల్వర్టు నిర్మించారు. సూళ్లూరుపేట నుంచి శ్రీకాళహస్తికి వెళ్లే సింగిల్‌రోడ్డును డబుల్‌రోడ్డుగా విస్తరించారు. మరో రూ.60 లక్షలతో చెంగాళమ్మ ఆలయం సమీపంలోని వాటంబేడుకు వెళ్లే రోడ్డును విస్తరించారు.

- పట్టణ శివార్లకు సైతం సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు
- బజారు వీధుల్లో రోడ్ల విస్తరణతో మారిన ముఖచిత్రం
- వార్డులు 25
- ఓటర్లు 34,863 మంది
- పట్టణంలో మొత్తం ఇళ్లు 17,500 ఇళ్లు
- మున్సిపాలిటీకి వార్షికాదాయం రూ.9.30 కోట్లు
- రూ.516.30 కోట్లతో అభివృద్ధి పనులు


నాడు సూళ్లూరుపేట మున్సిపాలిటీ పరిధిలోని వట్రపాళెం రోడ్డు దుస్థితి


నేడు వట్రపాళేనికి ఎంతో అందంగా వేసిన కొత్త సీసీ రోడ్డు


నాడు వట్రపాళెంలో అంతర్గత రోడ్డు దుస్థితి ఇది


నేడు వట్రపాళెంలో నిర్మించిన సీసీ రోడ్డు


నాడు సూళ్లూరుపేట-మన్నేముత్తేరి రోడ్డు నుంచి పందలగుంటకు వెళ్లే రోడ్డు దుస్థితి ఇది


నేడు సూళ్లూరుపేట-మన్నేముత్తేరి రోడ్డు నుంచి పందలగుంటకు వేసిన సిమెంట్ రోడ్డు ఇది

#### రోడ్డు విస్తరణ ఓ చరిత్ర



“ సూళ్లూరుపేట నుంచి శ్రీకాళహస్తిరోడ్డు ఎన్నో ఏళ్లనుంచి సింగిల్‌రోడ్డుగా వుండేది. దీని గురించి గత పాలకులు ఏనాడు పట్టించుకోలేదు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య దీనిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి రూ.7 కోట్లు నిధులు మంజూరు చేయించి పనులు పూర్తి చేయించడం చరిత్రే. వట్రపాళెం నుంచి పేరిమిటిపాడు అంటే సూళ్లూరుపేట సరిహద్దులు వరకు డబుల్‌రోడ్డు వేసి 17 గ్రామాల ప్రజలకు మంచి చేశారు.

– తుపాకుల ప్రసాద్, మన్నారుపోలూరు

#### సుందరంగా వట్రపాళెం కాలనీ



వట్రపాళెం కాలనీ ఏన్పడినప్పటి నుంచి రోడ్లులేక, వీధి దీపాలు లేక ఇబ్బందులు పడ్డాము. తెలుగుదేశం పార్టీ వోళ్లు వచ్చి వచ్చి చూసి వెళ్లేవారే గానీ కనీసం ఒక్క వీధిలైట్ వేసిన పాపాన పోలేదు. రోడ్డు లేక ఎన్ని ఇబ్బందులు పడ్డామో. చీకటి పడిందంటే కాలనీకి వెళ్లడానికి భయపడేవాళ్లం. ఇప్పుడు సిమెంట్‌రోడ్డు వేయడంతో ఆ భయం పోయింది. జాతీయ రహదారి నుంచి కాలనీ చివరిదాకా సిమెంట్‌రోడ్డు వేశారు. మాకు మంచి చేసినోళ్ల రుణం తీర్చుకుంటాము. – కే బుజ్జమ్మ, పసల పెంచలయ్య కాలనీ, వట్రపాళెం

#### మంచి చేసిన వాళ్లను గుర్తుపెట్టుకుంటాం



గతంలో టీడీపీ పాలకులకు ఎన్నోసార్లు చెప్పాం. రోడ్డు లేక పొలంలో కాలిబాటన వస్తుంటే విషపురుగుల బారిన పడేవాళ్లం. వర్షాకాలం వచ్చిందంటే అసలు బయటకు రాలేం. బయటనుంచి కాలనీకి రాలేని పరిస్థితులుండేవి. ఎన్నిసార్లు చెప్పినా వారు వినిపించుకోనేలేదు. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యకు ఓట్లు వేసినందుకు ఆయన మాకు రోడ్డు సౌకర్యం కల్పించారు. మా కలను నిజం చేసిన వారిని గుర్తుపెట్టుకుంటాము. మంచి చేసినోళ్లను మరిచిపోము. – ఎం కౌసల్య, పసల పెంచలయ్య కాలనీ, వట్రపాళెం

#### గతంలో కనీవినీ ఎరుగని అభివృద్ధి



సూళ్లూరుపేట మున్సిపాలిటీని గతంలో ఏ పాలకులు చేయలేనంతగా కనీవినీ ఎరుగని స్థాయిలో అభివృద్ధి చేశాం. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సహకారంతో మున్సిపాలిటీ రూపురేఖలు మార్చేశాం. ఎందుకంటే ఇది నా సొంతూరు. ఇక్కడే చదువుకోవడం, బాల్యమంతా ఇక్కడే గడపడంతో ఏదో ఒకరూపంలో రుణం తీర్చుకోవాలనే ఉద్దేశంతో అభివృద్ధి చేశాం. ఆశించిన స్థాయిలో అభివృద్ధి పనులు చేశానన్న సంతృప్తి ఉంది. – ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య, సూళ్లూరుపేట

# జగనన్నకు ఓటేద్దాం.. సంక్షేమంగా జీవిద్దాం!

- టీడీపీ మోసపూరిత హామీలను నమ్మొద్దు
- సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి



పెళ్లకూరు: ప్రచారంలో డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి, నాయుడుపేట: ప్రచారంలో సంజీవయ్య సతీమణి సుభాషిణి

నాయుడుపేటటౌన్: గడప వద్దకే పథకాలు పంపించిన జగనన్నకు ఓటేద్దాం... సంక్షేమంగా జీవిద్దాం అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సూళ్లూరుపేట అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య సతీమణి కిలివేటి సుభాషిణి పిలుపునిచ్చారు. ఆమె గురువారం పట్టణంలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ, టీడీపీ మోసపూరిత హామీలను నమ్మొద్దంటూ ప్రజలకు సూచించారు. గతంలో టీడీపీ పాలనలో ప్రజలకు ఎలాంటి పథకాలు అందాయో.. ఇప్పుడు జగనన్న ప్రభుత్వంలో పథకాలు ఎలా అందుతున్నాయో గుర్తుంచుకోవాలని పిలుపునిచ్చారు. మన ఇంటికే పథకాలు పంపించిన జగనన్న రుణం తీసుకునే సమయం ఇదేనని, అందరూ కలిసికట్టుగా ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరారు. టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి మోహన్ రెడ్డి, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు పాలేటి నాగార్జున, పార్టీ నాయకులు ముత్యాలరెడ్డి, వేనాటి చంద్రమోహన్ రెడ్డి, ప్రసాద్, సుబ్రహ్మణ్యం రెడ్డి పాల్గొన్నారు.

**పథకాలు ఇంటికే వస్తాయి**

ఓజిలి: పేదల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేసే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా గెలిపించుకుంటే, పథకాలు ఇంటికే వస్తాయని సర్పంచ్ కొణిదల విజయమ్మ అన్నారు. మండలంలోని ఇనుగుంట పంచాయతీ పరిధిలోని పాత, కొత్త పాళెంపాడు, ఎస్సీ, ఎస్టీ కాలనీల్లో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆమె మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో బచ్చల రాజారెడ్డి, జడపల్లి నాగరాజు, సుధాకర్‌రెడ్డి, రాజేశ్వరీ, సునీల్, గోవిందు, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

**డీవీ సత్రంలో వైఎస్సార్ సీపీ ప్రచారం**

దొరవారిసత్రం : మండలంలోని సింగనాలత్తూరు, మేలనాలత్తూరు, చవటకండ్రిగ, కట్టువాపల్లి, గొల్లపాళెం, పోలిరెడ్డిపాళెం, తనియాలి, వెదురుపట్టు తదితర గ్రామాల్లో గురువారం వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ముమ్మరంగా చేశారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను అందజేసి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేయాలని ఓటర్లను కోరారు. ఈ ప్రచారంలో వైస్ ఎంపీపీ దువ్వూరు గోపాల్‌రెడ్డి, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు హరి, పురుషోత్తం, నాయకులు రాధకృష్ణనాయుడు, పురుషోత్తం, రమేష్ పాల్గొన్నారు.

**ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం**

పెళ్లకూరు: సూళ్లూరుపేట అసెంబ్లీ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తిలకు భారీ మెజారిటీ సాధించడమే లక్ష్యమని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణ రెడ్డి అన్నారు. ఆయన చెన్నప్పనాయుడుపేట గ్రామంలో గురువారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు. గడిచిన ఐదేళ్ల పాలనలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించి రాష్ట్రానికి స్వర్ణయుగాన్ని తీసుకొచ్చిన జననేత జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చారు. బాగా అలోచించి ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.


డీవీ సత్రం: కరపత్రాలను అందజేస్తున్న వైస్ ఎంపీపీ గోపాల్‌రెడ్డి


ఓజిలి: ప్రచారం చేస్తున్న సర్పంచ్ విజయమ్మ


నేడు పాములకాలువ ఆనకట్ట నిర్మించిన వైనం

## పాముల కాలువకు ఆనకట్ట

సూళ్లూరుపేట : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అనతికాలంలోనే ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య 2019 మేనెల 11న శిథిలమైపోయిన పాములకాలువ అనకట్ట దుస్థితిని పరిశీలించి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అలాగే నెర్రికాలువను కూడా పరిశీలించారు. అంచనాలు తయారు చేయమని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అప్పటి ఇరిగేషన్ శాఖామంత్రి పీ అనిల్‌కుమార్‌యాదవ్‌కి పరిస్థితిని వివరించి యుద్ధ ప్రాతిపదికన పనులు చేసేందుకు । 32 కోట్లు మంజూరు చేయించారు. పాములకాలువ ఆనకట్ట పనులు పూర్తి చేశారు. దీంతో గడిచిన మూడేళ్ల నుంచి ప్రతి వర్షపు చినుకు ఆనకట్ట వద్ద నిల్వగా మారి నేరుగా చెరువులకు చేరుతోంది. నాలుగు గ్రామాలకు చెందిన రైతులు రెండు పంటలు వేస్తూ సంతోషంగా వున్నారు. నెర్రికాలువ సిమెంట్ లైనింగ్ పనులు జోరుగా సాగుతున్నాయి. ఇప్పుడు చెప్పండిరా టీడీపీ అబ్బాయిలూ.. అభివృద్ధి మీ హయాంలోజరిగిందా! మా హయాంలో జరిగిందా! అని వైఎస్సార్ సీపీ నాయకులు సవాల్ విసురుతున్నారు.


నాడు: పాములకాలువ ఆనకట్ట దుస్థితి ఇది..


నాడు నెర్రికాలువ దుస్థితి ఇది



నేడు నెర్రికాలువ మరమ్మతుల్లో భాగంగా సైడ్ వాల్ నిర్మాణం చేస్తున్న దృశ్యం, నెర్రికాలువకి సిమెంట్ లైనింగ్ వాల్ నిర్మిస్తున్న దృశ్యం

# నియోజకవర్గ టీడీపీలో వర్గపోరు

- కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల మధ్య ఆధిపత్య పోరు
- ఎన్నికలకు అడ్డుగా ఉన్న సతీష్ రెడ్డిని ఉదయగిరికి పంపిన అధిష్టానం



కొండేపాటి గంగాప్రసాద్ , వేనాటి సతీష్‌రెడ్డి

సూళ్లూరుపేట: తెలుగుదేశం పార్టీలో ఇరువర్గాల పోరు ప్రారంభమైంది. నెలవల విజయశ్రీకి మద్దతుగా కమ్మ సామాజిక వర్గానికి చెందిన కొండేపాటి గంగాప్రసాద్ పూర్తిస్థాయిలో అండదండలు అందిస్తున్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి నియోజకవర్గంలోనే ఉండి ఆమె గెలుపుకోసం ఆయన గట్టిగా కృషి చేస్తున్నారు. టికెట్టు కేటాయింపు విషయంలో నెలవల విజయశ్రీని మార్పు చేసే విషయంలో వేనాటి సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో రెడ్డి సామాజికవర్గమంతా ఏకంగా లోకేష్ వద్ద మొరపెట్టుకున్నా ఫలితం లేకుండా పోయింది. దీంతో సతీష్‌రెడ్డి ఎన్నికల విధుల్లో పాల్గొనాలా వద్దా అనే మీమాంసలో వున్నారు. లేదంటే పార్టీ మారిపోవాలా అనే ఆలోచనలో కూడా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం నియోజకవర్గంలో కమ్మ, రెడ్డి సామాజిక వర్గాల మధ్య వార్ నడుస్తోంది. టీడీపీలో సీనియర్ నాయకులుగా గుర్తింపు పొందిన వేనాటి రామచంద్రారెడ్డి ఇక్కడ తగిన గౌరవం లేదని విభేదించి వైఎస్సార్‌సీపీలో చేరిన విషయం తెలిసిందే.. ఆయన పార్టీ వదిలివెళ్లినప్పటి నుంచి గంగాప్రసాద్ సూళ్లూరుపేటలోనే వుండి రాజకీయం చేస్తున్నారు. ఇది వరకు ఎన్నికల సమయంలో మాత్రమే కనిపించి వెళ్లే ఆయన ఇప్పుడు ఇక్కడే వుండి రాజకీయాలు చేయడం రెడ్డి సామాజికవర్గంలో చాలామందికి నచ్చడం లేదు. వేనాటి వారికి చెందిన ఓ గది పార్టీ అవిర్భావం నుంచి పార్టీ కార్యాలయంగా వుంది. ఎన్నికలకు సంబంధించిన విధులు, నిధులు ఇక్కడ నుంచి పంపిణీ అయ్యేవి. ఈ సారి కేవలం పార్టీ కార్యాలయానికే పరిమితం చేసి ఆర్థిక పరమైన లావాదేవీలన్నీ గంగాప్రసాద్ ఇంటినుంచే జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఎన్నికల ఖర్చు కింద గంగాప్రసాద్ అనుచరుల ద్వారా వేనాటి సతీష్‌రెడ్డికి కొంతమేర నగదు పంపించారు. ఆయన తీసుకోకుండా ఆ డబ్బులను వెనక్కి పంపించేశారు. ఇటీవల బాలకృష్ణ ఎన్నికల ప్రచారానికి వచ్చినపుడు కూడా సతీష్‌రెడ్డిని ముందు వరుసలో ఆహ్వానించకుండా పట్టణ పార్టీ అధ్యక్షుడిని అభ్యర్థి విజయశ్రీ పిలవడంతో ఆయన అక్కడి నుంచి ప్రచారరథాన్ని దిగి వెళ్లిపోయారు. దీంతో ఈ రెండు సామాజికవర్గాల మధ్య తీవ్రమైన రాజకీయ వైరుధ్యం చోటుచేసుకుంది.

**ఈ విషయాన్ని మరింత లోతుగా పరిశీలిస్తే..**

సూళ్లూరుపేట రిజర్వుడ్ నియోజకవర్గం అయినప్పటికీ 1955 నుంచి రెడ్డి సామాజికవర్గానిదే పెత్తనంగా వుంది. ఆ రోజుల్లో కాంగ్రెస్‌పార్టీకి బద్దెపూడి పేరారెడ్డి అండదండలు అందించే వారు. ఆ తరువాత బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి, వేనాటి సుబ్బారెడ్డి ఆధిపత్యంలో వుండేది. తెలుగుదేశం పార్టీ అవిర్భవించాక ఆ పార్టీని స్వర్గీయ వేనాటి మునిరెడ్డి, వేనాటి రామచంద్రారెడ్డి నాయకత్వం వహిస్తూ వచ్చారు. కాంగ్రెస్ పార్టీకి వచ్చేసరికి స్వర్గీయ బద్దెపూడి వేణుగోపాల్‌రెడ్డి, బద్దెపూడి బాలగంగాధర్ తిలక్‌రెడ్డి, ఇసనాక హర్షవర్ధన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ వాకాటి నారాయణరెడ్డి నాయకత్వం వహించారు. బీజేపీకి కూడా బద్దెపూడి భానుప్రకాష్ రెడ్డి, ఖైరి పార్థసారథి రెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి లాంటి రెడ్డి సామాజికవర్గం వారే ఇక్కడ నాయకత్వ బాధ్యతలు చూసేవారు. ప్రస్తుతం తాటిపర్తి ఆదినారాయణరెడ్డి నాయకత్వం వహిస్తున్నారు. ఎస్సీ రిజర్వుడ్ నియోజకవర్గమైనప్పటికీ అభ్యర్థిని నిర్ణయించడం, ఆ అభ్యర్థి గెలుపుకోసం రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకులే తామే పోటీచేసినట్టుగా భావించి పని చేసేవారు.

**టీడీపీలో పెరిగిన కమ్మ పెత్తనం**

టీడీపీలో రెడ్డి సామాజిక వర్గం పెత్తనం పోయి, కమ్మ సామాజికవర్గం పెత్తనం పెరిగింది. 42ఏళ్లుగా పార్టీని కాపాడుకుంటూ వచ్చిన వేనాటి వారి పెత్తనాన్ని ఇటీవల తగ్గిస్తూ పార్టీ అధినాయకులు చంద్రబాబు, లోకేష్ తమ సామాజికవర్గానికి చెందిన కొండేపాటి గంగాప్రసాద్ నాయకత్వాన్ని చాపకింద నీరులా పెంచుతున్నారు. కొండేపాటి గంగాప్రసాద్ వ్యాపారం పేరుతో సూళ్లూరుపేటకు వచ్చి ఇక్కడ స్థిరనివాసం ఏర్పరచుకుని తన తెలివితేటలతో ఇక్కడున్న రెడ్డి సామాజికవర్గానికి చెందిన కొంతమందిని చేరదీసి వేనాటి వారి పెత్తనాన్ని తగ్గిస్తూ వచ్చారు. వేనాటి వారి మద్యం వ్యాపారంలో సైతం వేలుపెట్టి కెలికి వారిని వ్యాపారంలో కూడా దెబ్బ తీశారు. గంగాప్రసాద్ తన వ్యాపార సామ్రాజ్యాన్ని చెన్నైకి మార్చుకున్నప్పటికీ ఇక్కడ రాజకీయాన్ని మాత్రం వదిలిపెట్టలేదు. గతంలో పరసా వెంకటరత్నయ్యకు వేనాటి వారు టికెట్టు తెస్తే అతన్ని ఓడించేందుకు గంగాప్రసాద్ కారణమయ్యారనేది బహిరంగ రహస్యమే. గంగాప్రసాద్ వర్గీయులుగా వున్న ఆకుతోట రమేష్, గాలి మాధవనాయుడు లాంటి అనుచరులతో ఎన్నికలు పూర్తి చేసుకోవాలన్న కసరత్తులో ఉన్నారు. ప్లాన్ ప్రకారం వేనాటి సతీష్‌రెడ్డి పెత్తనం లేకుండా ఉదయగిరి నియోజకవర్గం ఎన్నికల పరిశీలకుడిగా పంపేశారు. అంటే వేనాటి సతీష్‌రెడ్డి అడ్డు తొలగించినట్టుగా వుంది పరిస్థితి. సొంత నియోజకవర్గంలో పనిచేసి అభ్యర్థిని గెలిపిస్తే సతీష్‌రెడ్డికి ఎక్కడ పేరు వస్తుందోనని పథకం ప్రకారం ఆయన్ని ఎన్నికల పరిశీలకుడి పేరుతో పంపేశారు. ఆయనకు ఇష్టం లేకపోయినప్పటికీ బలవంతంగా ఉదయగిరికి వెళ్లారు.